**31-35** కింది అపరిచిత గద్యాన్ని చదివి **31** నుండి **35** వరకు ప్రశ్నలకు సమాధానాలు గుర్తించండి.

సంస్కృత పదం ''ఉపాసన'' వాస్తవిక జ్ఞానం అన్న అర్థాన్నిస్తుంది. తైత్తి రీయోపనిషత్తును పరిచయం చేస్తూ శంకరా చార్యుల వారు ఉపనిషత్ శబ్దానికిదే అర్థం వివరించారు.

మనిషి జ్ఞానంకోసం బాహ్యవస్తువుల మీద ఆధారుడతాడు. అంతర్మథనం ద్వారా వాటి నుంచి సత్యాన్ని గ్రహిస్తాడు. జనరంజకమైన ఈ ధ్యానవిధానాన్ని 'ఉపాసన' గా వ్యవహరిస్తారు. ధ్యానంలో వివిధ గుర్తులు ఉపయోగిస్తారు. వాటిని అంతిమ వాస్తవాన్ని తెలుసుకోవడానికే ఉపయోగిస్తారు వస్తువుల ఉనికి, మూలం గురించే మనిషి ధ్యానిస్తాడు. శూన్యంలోంచి సృష్టి జరిగిందని ఉపనిషత్తులు వివరిస్తున్నాయి. ''ఉనికి'' ముందు, ఇప్పుడు, తరవాత ఉంటుంది. శాస్త్రవిజ్ఞానంలోని 'పరిణామ సిద్ధాంతాన్ని' బలపరిచే ఉపనిషత్తుల ''క్షీణత'' సిద్ధాంతం కూడా అన్ని వస్తువులూ ''ఉనికి'' ప్రక్షేపకాలే అని, అన్నీమూలానికి లేదా అసలు స్థితికి చేరుకోవాలనీ, అలా అదృశ్యమై జడ స్థితికి చేరుకొన్నట్టుగా అంతకు ముందు ఉన్నట్టుగా ముందు ఉండేట్టుగా ఉంటుందని భావించాలి.

**31.** తైత్తి రీయోపనిషత్తును పరిచయం చేస్తూ శంకరాచార్యులు ఉపనిషత్ శబ్దానికి వివరించిన అర్థం :

(1) అవాస్తవిక జ్ఞానం

(2) వాస్తవిక జ్ఞానం

(3) ఆధ్యాత్మిక జ్ఞానం

(4) ప్రాపంచిక జ్ఞానం

**32.** జ్ఞానంకోసం బాహ్యవస్తువుల మీద ఆధారపడే మనిషి దీని ద్వారా వాటినుంచి సత్యంగ్రహిస్తాడు

(1) అంతర్మథనం

(2) జననం

(3) ఉపాసన

(4) బాహ్యచింతన

**33.** ధ్యానంలో వివిధ గుర్తులు ఉపయోగించడం ద్వారా తెలుసుకొనేది :

(1) వర్తమాన వాస్తవం

(2) అధి వాస్తవం

(3) భవిష్యత్ వాస్తవం

(4) అంతిమ వాస్తవం

**34.** ఉపనిషత్తుల వివరణ ప్రకారం సృష్టి ఇందులోంచి జరిగింది :

(1) విశ్వం

(2) అంతరాళం

(3) శూన్యం

(4) పదార్థం

**35.** శాస్త్ర విజ్ఞానంలోని 'పరిణామ సిద్ధాంతాన్ని బలపరిచే ఉపనిషత్తుల సిద్ధాంతం :

(1) క్షీణత సిద్ధాంతం

(2) జడ సిద్ధాంతం

(3) అభల సిద్ధాంతం

(4) చల సిద్ధాంతం

**36 - 40** కింది అపరిచిత పద్యాన్ని చదివి, ఇచ్చిన ప్రశ్నలకు సమాధానాలు గుర్తించండి.

నిర్గత ప్రాణు రాధేయు నిజకరములఁ
గరుణ పెంపున నంటుట కారణముగఁ
బావన స్నానమొనరింపఁ బోవునట్టు
లపరజలనిధిలోనికి నరిగె నినుఁడు

**36.** ఈ పద్యార్థాన్ని బట్టి మరణించినవాడు
(1) అభిమన్యుడు
(2) ద్రోణుడు
(3) భీష్ముడు
(4) కర్ణుడు

**37.** కవి వర్ణనను బట్టి సముద్రంలోకి వెళ్లినది :
(1) చంద్రుడు
(2) సూర్యుడు
(3) తారలు
(4) వేగుచుక్క

**38.** ఈ పద్యంలోని అలంకారం :
(1) రూపకం
(2) ఉత్ప్రేక్ష
(3) అతిశయోక్తి
(4) ఉపమ

**39.** ఈ పద్యంలోని ఛందస్సు
(1) తేటగీతి
(2) కందం
(3) ఆటవెలది
(4) ద్విపద

**40.** 'స్నానమొనరింప' విసంధి రూపం :
(1) స్నాన + మొనరింప
(2) స్నానమొన + రింప
(3) స్నానము + ఉనరింప
(4) స్నానము + ఒనరింప

41. గురజాడ అప్పారావు కన్యా శుల్క నాటకంలో కన్యా శుల్క సమస్యతో పాటు కనిపించే ఇతర సామాజిక సమస్యలు

(1) వితంతుసమస్య, వేశ్యా సమస్య

(2) వరకట్న సమస్య, వితంతు సమస్య

(3) వేశ్యాసమస్య, వరకట్న సమస్య

(4) బాల్యవివాహ సమస్య, 'సతి' సమస్య

42. 'కాకినలుపు' సమాసం

(1) రూపకం

(2) ఉపమాన, పూర్వపద కర్మధారయం

(3) ఉపమానోత్తరపద కర్మధారయం

(4) ద్వంద్వం

43. 'గ్రంథరచనా కాలములను తెలిసికొనుటకు చరిత్రయె ఆధారము' అనేవాక్యానికి ఆధునిక భాషారూపం :

(1) గ్రంథ రచనా కాలాలను తెలుసు కోవడానికి చరిత్ర ఆధారం

(2) గ్రంథ రచనా కాలములను తెలుసు కోనుటకు చరిత్రయె ఆధారం

(3) గ్రంథ రచనా కాలాలను తెలుసు కోనుటకు చరిత్రయె ఆధారం

(4) గ్రంథ రచనా కాలములను తెలిసి కోనుటకు చరిత్రయె ఆధారం

44. కింది వాటిలో వర్గతృతీయ వర్ణాలు

(1) క, చ, ట, త, ప

(2) గ, జ, డ, ద, బ

(3) ఖ, ఛ, ఠ, థ, ఫ

(4) ఘ, ఝ, ఢ, ధ, భ

45. వాక్యంలోని పదాల సరయిన క్రమం

(1) సర్వశ్రేయం సత్యం, లేకపోతే అది సర్వధర్మాలూ వ్యర్థం

(2) సత్యం సర్వశ్రేయం, లేకపోతే అది సర్వధర్మాలూ వ్యర్థం

(3) సర్వశ్రేయం సత్యం, లేకపోతే అది వ్యర్థం సర్వధర్మాలూ

(4) సత్యం సర్వశ్రేయం, అది లేకపోతే సర్వధర్మాలూ వ్యర్థం

46. రాళ్ళపల్లి అనంతకృష్ణ శర్మ ఆంధ్రీకరించిన గ్రంథం :

(1) గాథా సప్తశతి

(2) కథా సరిత్సాగరం

(3) బృహత్కథ

(4) సారస్వతా లోకనం

47. 'దానం' అనేమాటకు పర్యాయపదాలు

(1) చాగం, వాసరం, దోహం

(2) ఉపదానం, అవాసస్యం, హిరణ్యం

(3) నిర్వాపనం, ప్రతిపాదనం, ప్రతిహారం

(4) త్యాగం, వితరణం, ఈవి

48. 'దేవైశ్వర్యం' పదంలో సంధిరూపం :

(1) గుణసంధి

(2) వృద్ధి సంధి

(3) సవర్ణ దీర్ఘ సంధి

(4) విసర్గ సంధి

49. 'సేవ', 'పూజ' అనే అర్థంగల 'కైంకర్యం' అనే పదానికి అపహరించు 'దొంగిలించు' అనే అర్థాలు వ్యవహారంలోకి రావడాన్ని ఇలా అంటారు :

(1) అర్థవ్యాకోచం

(2) అర్థసంకోచం

(3) అర్థాపకర్ష

(4) లక్ష్యార్థ సిద్ధి

50. 'ఉపాధ్యాయుడు శిష్యుడిని శిక్షించాడు' అనే వాక్యం

(1) కర్మణ్యర్థకం

(2) కర్త్రర్థకం

(3) ప్రేరణార్థకం

(4) విధ్యర్థకం

51. 'తీరం' అనే మాటకు వికృతి

(1) తీర్థం

(2) ఒడ్డు

(3) తీవరం

(4) దరి

52. 'కవి' అనే మాటకు నానార్థాలు

(1) కవిత్వం చెప్పేవాడు, శుక్రుడు

(2) పండితుడు, బృహస్పతి

(3) బుధుడు, గురువు

(4) సూరి, విప్రుడు

53. రవి 'నేను భావకవిని' అన్నాడు,అన్న ప్రత్యక్ష వాక్యాన్ని పరోక్ష వాక్యంగా మారిస్తే

(1) రవి నేను భావకవి నన్నాడు

(2) రవి నువ్వుభావకవివన్నాడు

(3) రవి అతను భావకవి అనిఅన్నాడు

(4) రవి తను భావకవినన్నాడు

54. 'అమ్మబోతె అడివి, కొనబోతె కొరవి' అన్నది :

(1) జాతీయం

(2) సామెత

(3) పలుకుబడి

(4) పదబంధం

55. మనం అక్షరమాలలో వాడుతున్న 'తలకట్టు' బ్రాహ్మీలిపిలో కనిపించిన విధం

(1) అడ్డగీత

(2) నిలువుగీత

(3) పొడుగుగీత

(4) పొట్టిగీత

56. పాఠశాలల్లో వాడే ప్రతిస్పందించే బోర్డులపై రాసేరాతను వెంటవెంట సరిదిద్దడమే గాక ప్రశ్నలకు సమాధానం కూడా ప్రదర్శించేది

(1) బాల్ పెన్ను

(2) లేజర్ పెన్ను

(3) రిమోటు పరికరం

(4) మార్కర్ పెన్ను

57. నిర్దుష్టమైన పఠనలేఖనాలు అలవడడానికి కావలసినది

(1) నిర్దుష్టమైన వాచకచర్య

(2) నిర్దుష్టమైన అభ్యసనం

(3) నిర్దుష్టమైన వాచికచర్య

(4) నిర్దుష్టమైన అభ్యాసం

58. బోధన ప్రణాళికను, అందుకవసరమైన పరికరాలను అభివృద్ధి చేసుకోవడానికి శిశు మనస్తత్వశాస్త్ర సూత్రాలు, క్రీడాపద్ధతులు సరిపోతాయని విద్యావేత్తలు అంటారు దీనికే మరోపేరు

(1) లింగ్విజం

(2) సైకో ఎనాలిసిస్

(3) సైకోలింగ్విస్టిక్స్

(4) సైకోలిగిజం

59. విషయ వర్గీకరణం, విషయ సంగ్రహణం లేదా చర్చ, విద్యార్థి లేఖనం, విద్యార్థి పఠనం దోషసవరణం అను క్రమాన్ని అనుసరించే బోధన

(1) వ్యాసబోధన

(2) వ్యాకరణబోధన

(3) కథాబోధన

(4) గద్యబోధన

60. అన్ని బోధనాంశాలకు సముచిత ప్రాధాన్యత ఉండాలన్న మూల్యాంకనా లక్షణం

(1) ఔపయోగికత

(2) వ్యాపకత

(3) స్పష్టత

(4) ప్రామాణికత